Tit-Bits of Animal Life

V.20. No.1. January 1922.

KZm 211,N01TB
N22:20.1
197950

Vol. XX] January, 1922 [No. 1

Society for the Prevention of Cruelty to Animals, Madras

ENGLISH & TELUGU.

# TIT-BITS OF ANIMAL LIFE

జంతు వర్తమాన సారము.

*Copies can be had on application to the Honorary Secretary, S P.C.A.. Vepery, Madras.*

Annual Subscription, Half a Rupee, payable in advance.



EDITED BY

K. CHENGALVARAYA AYYAR, B.A., B.L.,

*Member of the S.P.C.A.*

చెన్నపురి: జీ. హిం. ని. సంఘపు మెంబరైన

కే. చెంగల్వరాయ అయ్యర్, బి.ఏ., బి.ఎల్., గారివలన రచియింపబడియె.

PUBLISHED QUARTERLY

A QUARTERLY JOURNAL—Vol. XX, No. 1

1922

JANUARY—జనవరి నెల

CONTENTS

*English.*


| | PAGES |
|---|---|
| Trix: A Eulogy on a Dog ... ... | 1 |
| Teaching Dogs Instant Obedience ... | 2 |
| The Value of Pets... ... ... ... | ,, |
| Disposition of Old Horses ... ... | 3 |
| Do. do. ... ... ... | |


విషయసూచిక

తెనుగు.


| | పుట |
|---|---|
| జంతువుల కాటలు నేర్పించుట ... ... | 4 |
| కోడెను రక్షించుటకు బండియాగుట ... | 5 |
| కుక్క దోపిడిని నివారించుట ... ... | ,, |
| తన యిల్లు గుర్తించిన గుఱ్ఱము ... ... | 7 |
| కుక్కలను చిత్రహింసచేయుట ... ... | ,, |
| తెలివిగల పిల్లి ... ... ... | ,, |



# TIT-BITS OF ANIMAL LIFE.

A QUARTERLY ADVOCATE OF HUMANITY FOR SCHOOLS AND FAMILIES.

# జంతు వర్తమాన సారము.

పాఠశాలలోను ఇండ్లలో నుపయుక్తమగు మూడు నెలల కొకమారు ప్రచురింపబడు

జీవకారుణ్య విషయముల పత్రిక.

సంపుటము XX.] JANUARY 1922-సం॥ జనవరి నెల. [సంచిక 1.


## Trix: A Eulogy on a Dog

By Alva A. Swain

[In the Pueblo *Chieftain*]

Trix is dead! Murdered by an unscrupulous autoist who deliberately swung the front wheels of the car and crushed his retreating figure.

Trix was just a little black and tan Russian terrier street dog that came to our home about ten years ago and that did his part well towards making that home happy. He helped to raise the boys. He never overlooked an opportunity to be cheerful and he lived a useful life without once injuring a friend or retaining a hatred towards an enemy. He was never too tired to accompany any member of the household down the street or too busy to give the home-greeting to the returning way-farer. He guarded the automobile in return for his rides and in every way earned his keep and maintained his position and self-respect. He was the subject of many an article from my pen, and many a good story from the lips of those who knew and loved him. Perhaps not two hundred persons knew him, and perhaps not over twenty of that two hundred cared for him, and only four really loved him, yet: He fought a good fight; he kept the faith.

About six o'clock last Thursday evening, he was crossing the street somewhat apart, but with his chum and companion, our younger boy, Newton. One of those men who delight in teasing children and animals (men in whom we think the Almighty makes a mistake when He creates them) came driving towards them in an automobile. Without any reason the man swung the car toward the animal-child of our family love. Bravely the little fellow tried to save his own life. Gallantly he ran towards Newton, his playmate and friend on the sidewalk, but old age and works well done had left their imprint on his vitality and he could not 'go over the top' of the curbing. Fate ruled against him. The wheel of that devil-driven car caught and crushed the body of the one life that has always stood with patty-paws uplifted towards me and face smiling at me when I came home morning, noon or night—rested or tired; cross or pleasant.

Painfully, but yet bravely, the little soldier dragged himself to the lawn where he had romped away the play hours of his life. Pitifully he licked the hands of those who sat on the ground around him weeping over his arm, and trying to assuage the pain that he was enduring. When the physician came he was carefully placed on his blanket and carried to his corner in the home. No group of four ever shed more heartfelt tears round the death-bed of a loved one. The memory of that dog doing his part to make our home-life pleasant completely crowded all other thoughts out of our minds and genuine mourners knelt by his side and reverently asked God to make the last moments painless.

Near the end he slowly turned his head and laid it in my hand. Then just as the clock, whose chimes always commanded

The question had no reference to worn-out horses. A horse that is worn-out is past work, and, strictly speaking, cannot be recuperated and made fit to work. Three courses are open—(1) to shoot the animal; (2) to maintain him at the rest farm to the end of his days at the expense of the people who support the farm; (3) to sell him for his approximate value to some one who apparently will give good treatment.

The first plan is unthinkable, for where is there any humanitarianism in recuperating an animal—nursing him through his sickness—and taking his life when his period of travail has passed? If the animal is to be killed, recuperation is waste of time and money, and protracts suffering.

The second plan is equally irrational. If carried out, our rest farm could soon be overrun with horses having no other purpose in life than to eat all the food they can consume 365 days in the year.

As to the third plan, remember the question referred to old horses, old in point of years, and able to work. What is wrong about a horse that is merely up in years? The Work-Horse Parade, over which Mr. Merwin presides, gives prizes for old horses in good working condition. One such prize-winner was thirty-four years old, and still working. If it is wrong to work a horse advanced in years, what are we to think of an organization that gives prizes to the owners? 'Old Jack,' at the age of forty-six, drew the manure wagon at the Rest Farm of the Boston Animal Rescue League (Henry C. Merwin, Director). Work being quite in order, then, how can there be reasonable objection to the sale of a perfectly fit horse for labour suited to his years and condition?

A CORRESPONDENT.

### జంతువుల కాటలు నేర్పించుట.

ప్యారిసులోని జనులు వినోదార్థము కోతులను, తోడేళ్లను, నక్కలను కొని పెంతురు. కొంచెముకాలమైన తర్వాత వానిపై ప్రేమ తగ్గినప్పుడు వానిని పనిలేని పనిముట్టువలె సర్కసువారికైనను, విద్యలు చూపువారికైన నమ్ముదురు. ఇన్నాళ్లు చాల సుకుమారముగ పెరిగిన యీ జంతువు లన్యునిచేబడి చాల యవస్థపొందుచున్నవి. అది పడు కష్టము కొందరు వ్రణవైద్యులు ప్రాణమున్నప్పుడే జంతువులనుకోసి పరీక్షించుట, అనగా నింగ్లీషులో "వివిసెక్షన్" అనుదానికంటె చాల క్రూరమైనది. ఎట్లనగా నా పరీక్షలో జంతువులు కొంచెముసేపు చిత్రవధపడినను త్వరలో ప్రాణముపోవును. ఇక్కడనో మరణమను విడుదలలేకనే యెల్లప్పుడును బాధపడును.

నేను వారమునకు రెండుసార్లు సర్కసువాడు జంతువుల కాటలు నేర్పించుచోట్లకు పోదును. ఆ యాటలను చూచుటయే మిగుల కష్టము. కొంతకాలమొక స్త్రీదగ్గఱ పెరిగి యామెకు విసుగుపుట్టి విడిచిపెట్టబడిన యొక నక్కను చూచితిని. అది మిగుల సుకుమారముగ బెరిగినందున దగ్గఱకు వచ్చువారు తన్నాదరింతురని వేచియుండెను. అతడు దాని నైదడుగుల యెత్తుననుండు మఱియొక నక్కపైగా నెగిరి దుముకునట్లు కొట్టికొట్టి నేర్పుచుండెను. పాపమా నక్క స్పృహదప్పి బోనులో నొక మూలజేరి యేమిచేయుటకును తోచక నిలచియుండెను. నేను దాని బోనులోనికి బోయి ప్రేమతో నా బుట్టలోనుండు మాంసపు ముక్క నొకదాని నిచ్చి దాని నెగిరించితిని. ఆ సర్కసువాడు దాని కడుపులో కురుపున్నదనియు, తాకగనే యరచుననియు చెప్పెను. వాడేమిచెప్పిననేమి. ఆ జంతువు చచ్చినతర్వాతనేమి సుఖపడునో గాని దానిలోపల నెల్లప్పుడును దాని నతడెగిరించుచునే యుండును.

నేనొక యెలుగుబంటునుకూడ చూచితిని. దానిని దాని పొడుగంత చీకటి గుహయందుంచిరి. అది యచటనే యనేకమాసము లుండెను. దాని యొక ప్రక్క ముక్కుకు గొలుసువేసి కట్టినందున నది తెగిపోయెను. దానివలన రెండవ ప్రక్క ముక్కుకు రంధ్రముచేసి గొలుసుకట్టియుండిరి. గొలుసు నాలుగంగుళముల పొడవైయుండుటచేత నది తలయెత్తుటకే వీలులేకుండెను. మఱి దానికితర స్వేచ్ఛలేదని చెప్పుట యనవసరము. దాని కష్టమెప్పుడు తీరును. దానికి కొంచెము రొట్టెయు, పండ్లును పెట్టితిని. దాని యజమానుడట్లుచేసిన నది కరచునని చెప్పెను. జంతువులు మనుజుని క్రౌర్యముచేత దుస్వభావులగు టెంతయు నిజమేకదా.

పోయిన యాదివారమొకడు యేనుగుచేత నొక మధ్యాహ్నము నాలుగుసార్లు విద్యలు చేయించి మఱల చేయనందున దాని తొండమును నెత్తురు వచ్చునంతవఱకు నీటెతో పొడిచెను.

ఈ జంతువులను దిగుమతి చేయకూడదు. అట్లు చేసినను వానిని క్రూరముగ జూడకుండునట్లు రాజ్యశాసనమైన యుండవలెను. మిక్కిలి క్రూరుడుగానుండు వానిదగ్గఱనుండి జంతువులను తీసివేయు శాసనమెప్పుడు వచ్చునో!

### కోడెను రక్షించుటకు బండియాగుట.

అమెరికాలో నొక రైలు పోవుచుండగా నది రెండు స్టేషనులనడుమ నిష్కారణముగ నిలిచెను. మేము కారణము గనుగొనుటకు క్రిందికి దిగితిమి. కొంతదూరమున డ్రైవరును, గార్డును, మఱికొందరు మనుష్యులును బురదమట్టిలో దిగబడిన కోడెదూడ నొకదానిని పైకెత్తుచుండిరి. ఎంజనువాడును, గార్డును ఆ మార్గమున పోవునపుడు రెండు దినములు ముందే దానినిచూచి ప్రక్కయూరివారికి తెలియజేసిరి. వారు దానినెత్తుట కేమియు ప్రయత్నము చేయరైరి. రెండు దినములవఱకది యచటనే యుండుటంగని వారు బండినిలిపి బాటసారుల సాహాయ్యముచేత నిరువది నిమిషములలో దానిం బైకెత్తిరి. మఱియొక దినమది యట్లుండిన చచ్చియే యుండును.

వారు దానిని పొడినేలకు తెచ్చినతర్వాత నది గడ్డిలేకయును, పైకివచ్చుట కది పడినశ్రమవలనను లేవలేకుండెను. వారు దానిని కాలు సాగునంతవఱకు పట్టుకొని యటునిటు నడిపించిరి. తర్వాత వారందరును బండెక్కిపోయిరి. ఆ బండిలో నొకరిద్దరు పెద్దమనుష్యులు అల్పమగు దూడకై బండిని యరగంటసేపు నిలిపినందుకు ఫిర్యాదుచేసిరి. కాని నావలనే యందరు ప్రయాణీకులును ఆ దయామయత్వమునకు సంతసించిరి. దీనిని విని మీరును సంతోషింతురని యెంచెద.

### కుక్క నోపిడిని నివారించుట.

ఆంగ్లేయదేశమున ప్రథమ మంత్రిస్థానము వహించి గొప్ప ఖ్యాతిపొందినవారగు సర్ రాబర్టు పీల్ దొరగారు కుక్కలయెడ్ద చాలా ప్రేమ కలిగియుండెను. కుక్కల సామర్థ్యమును నిరూపించునట్టి యొక సంభవమునుగుఱించి ఆయన ఎన్నోపర్యాయములు చెప్పియున్నారు. ఆ వృత్తాంతము ఆస్ట్రేలియాదేశమున ప్రచురింపబడు "బ్యాండ్ ఆవ్ మెర్సి" యను పత్రికలో కొన్నినెలలక్రింద వెలువడిన సంచికలో కనబడుచున్నది.

సర్ రాబర్టుపీల్ చిన్నవాడుగానుండి

నప్పుడు ఆక్సుఫర్డు పరీక్షకుడుగాను ఇప్స్విచ్ నగరములో నొక ప్రైవేటు ఉపాధ్యాయునియొద్ద చదువుకొనుచుండెను. పొరుగూరిలో కృషికుడొకడు తన పశువులను ఇప్స్విచ్ నగరపు సంతలో మంచివెలకు అమ్మి మిక్కిలి ధనము పెట్టుకొనియుండెను. అతడు మంచి జాతికుక్క నొకదానిని ఎక్కువ ప్రేమతో పెంచుచుండెను. ఆ కుక్క సదా అతనితో నుండెను. అతడెక్కడ పోయిన నా కుక్క వెంటనే వచ్చును. ఆ నాడు అంగడిలోనుండి యతడు మిక్కిలి డబ్బుతో తన కుక్కను వెంటపెట్టుకొని వచ్చునప్పుడు త్రోవలో ఒక సత్రమునకుపోయి కొంచెము సారాయము త్రాగెను. తన ఎద్దులకు మంచి క్రయము దొరికినదొకటి, రెండవది సారాయము త్రాగినందువలన గలిగిన ఉత్సాహము; రెండునుచేరి వాడు ఆనందపరవశుడై సత్రపు యజమానునితో తన మంచి యదృష్టమునుగుఱించియు, అప్పుడు తనయొద్దనుండిన ధనమునుగుఱించియు డంబముగా "నేను ఈనాటిరాత్రి త్రోవలో నుండు నా కొమార్తె యింటిలో దిగి తెల్లవారినచో నా యింటికి పోదును. నా ఐశ్వర్యమును విని యది ఎంత సంతోషము పొందగలదు. నీకు తెలియునా" యని చెప్పెను. ఆ సత్రపు వాడతనిని బాగుగ నెఱిగియుండినందున వానిని అభినందించెను; వాని యదృష్టమును పొగడెను. ఆ పల్లెటూరివాడు తన కుక్కకై సైగ చేసి బయలుదేరెను.

కుక్క ఆ చోటువిడిచి కదలకుండెను. ఒకటి రెండు సారులు మంచితనముతో పిలిచెను. కదలుటలేదు. మూడవమారు కోపముతో పిలిచి చూచెను. అంతయు నిష్ప్రయోజనంబయ్యె. అది బల్లక్రింద దాగెను; చేతికి పట్టుబడలేదు. ఎంత చెప్పినను రాలేదు. అది తన జీవితమున ఇదే మొట్టమొదట యజమానునిమాట నెదిరించుట. ఆ కాపువాడు 'ఇదేమో ఆశ్చర్యముగ నున్నది. చిన్నపిల్లగా నుండునప్పటినుండి నా నీడవలె నెప్పుడును నన్ను విడిచిపోయినది లేదు. నేను గుడికిపోవుసమయమునకూడ నన్ను వెంబడించును. ఇప్పుడు దానికేమాయెనో తెలియుటలేదు. సరి, నేను పోయెద'నని కుక్కను తనస్నేహితునకప్పగించి తెల్లవారినంత యింటికి పోవునపుడు వచ్చి కుక్కను గైకొందుననిచెప్పి ఇష్టములేకనే వెళ్లెను. మరుసటిదినము తెల్లవారిజామున గుఱ్ఱమెక్కి యూరికి బయలుదేరెను. అప్పుడు మరల కుక్కను పిలిచెను. అది కనబడదయ్యె. కొంతదూరము పోవునప్పుడు మార్గము ఇరుకైయుండెను. అచ్చట తటాలున వానికుక్క గుఱ్ఱమునకెదుటవచ్చి, మొరుగుచు ముందువెనుకలకు పరుగెత్తుచు గుఱ్ఱమునాప బ్రయత్నించెను. గుఱ్ఱమును నిలుపుట సాధ్యమైనపనికాదని తలచి ముందుగ నుండిన ఒక్క నిట్టనిలువైన గట్టునెక్కి అదృశ్యమయ్యెను. ఒక నిమిషము పిదప ఆ గట్టునుండి ఒక మనుష్యుడు దొర్లుచుండ ఆ కుక్క వాని గొంతును బిగువుగా పట్టుకొనియుండెను. తరువాత ఇంకొక మనుజుడు తన ప్రాణము తప్పించుకొనుటకు పరుగెత్తుచుండెను. అది చూచి యా పంటకాపు వానియొద్దకు పరుగెత్తెను. అప్పుడా దొంగ "తమ కుక్కను పిలువుడు. అంతటిని చెప్పివైచెద" నని యఱచెను. కృషికుడు తన చిన్నకుక్కను ఈవలికి పిలిచెను. భయకంపితుడగు నా మనుష్యుడు ఇట్లు చెప్పసాగెను. "నీవు సత్రమువాడితో నీ యొద్దనుండు ధనమునుగూర్చి మాట్లాడుచుండినప్పుడు నేనును, నా మిత్రుడును ఒక మూలయందు కూర్చుండి నీమాటలన్నింటిని వినుచుంటిమి. అప్పుడే, కావలసియున్న నిన్ను చంపియైనను నీ ధనమును



అపహరింపదలచితిమి. అయితే కుక్క మమ్ముల వదలకుండెను. మేము వచ్చునప్పుడు అది మా వెంటనే కొంతదూరమున నీ సందువరకు వెంబడించెను. మేము దాగికొంటిమి. మాకు తెలియక అదికూడ దాగికొనెను. నీవు ఇక్కడ వచ్చువరకు నీ కుక్క మాకు తెలియక దాగికొనియుండి నీవు వచ్చినతోడనే బయటవచ్చి మమ్ము పోనీయకుండెను."

ఈ వృత్తాంతము జరుగుసమయమున కొందరు మనుష్యులు అక్కడకువచ్చి పోలీసు వారిని రప్పించిరి. ఆ దొంగను విచారణచేయునప్పుడు కోర్టులో పీల్‌దొర విచ్చేసియుండి సాక్ష్యములన్నిటిని వినుచుండెను. మాజిస్ట్రేటు ఆ కుక్కను కోర్టుకు తెప్పించి, తన కృతజ్ఞతవలనను, బుద్ధిచాతుర్యమువలనను, తన యజమానుని ప్రాణమును, సొమ్మును కాపాడినందులకు దానికియొక 'మెడల్' ఒసంగిరి. ఆ కుక్క ఆ మెడలును తన జీవితపర్యంతము ధరించి యుండెను.

పేరుపొందిన యా చిన్నకుక్కను గుఱించి ఎన్నిమారులు మాటలాడినను సర్ రాబర్టుపీల్ విసుగు బొందకుండెను.

### తనయిల్లు గుర్తించిన గుఱ్ఱము.

చికాగోపట్టణములో నొకనికొక గుఱ్ఱము కలదు. ఒక దినమున దానినెవరో దొంగిలించుకొనిపోయిరి. చాలకాలము కడచెను. ఒకనాడాగుఱ్ఱము జీనుతోగూడ బండిని లాగుకొనుచు ప్రాతయజమానుని యింటికి వచ్చెను. ఆ క్రొత్తజీను బండి యెవ్వరిదో యాతనికింతవరకు తెలియదట.

### కుక్కలను చిత్రహింసచేయుట.

అమెరికా ఖండములో కాలిఫర్నియా ప్రాంత్యమున సాన్ బెర్నార్డినో నగరపరిపాలనాధికార్లు లైసెన్సులేని కుక్కల విషయమునచేయు అన్యాయమింతంతకాదు. కుక్కలను పెంచువారు కుక్క పన్ను చెల్లించనియెడల వారి కుక్కలనుపట్టి ప్రాణముండునప్పుడే వానిని కోసి పరీక్షచేయుటకు మెడికల్ కాలేజి విద్యార్థులకు ఇచ్చివేయుదురు. ఆ యూరిలో లైసెన్సులేని కుక్కలను తెచ్చి 24 ఘంటలసేపొక యింటిలో పెట్టిపెట్టెదరు. అంతలోపల వాని సొంతగాండ్లువచ్చి పన్నుచెల్లించి వానిని విడుదలచేసుకొననిచో మెడికల్ కాలేజికి పంపెదరు. ఈ ఘోరమైన కృత్యము ఎంతో నాగరికత బొందియున్నదని చెప్పబడు నమెరికాదేశములో జరుగునని మా పాఠకులు సులభముగా నమ్మజాలరు. కాని మేము పైన వ్రాసినదంతయు నిజమే. ప్రాణులయందు భూతదయకలిగినవారీ యన్యాయమును తొలగించుటకు తమవలన సాధ్యమైనంతవఱకు ప్రయత్నింతురుగాక.

### తెలివిగల పిల్లి.

ఒక పెద్దమనుష్యునియింటిలో నొక పిల్లి కలదు. దాని నా యింటిలోనివారందరు నెక్కువగా ప్రేమించుచుండిరి. ఒకదినము రాత్రి ఆ యింటియజమానుడు యిల్లువిడిచి యెక్కడకో పనిమీద వెళ్లెను. ఇంటిలోని బిడ్డలందరును నిద్రపోవుచుండిరి. అప్పుడాపిల్లి యజమానుని భార్యయొద్దకు వెళ్లి యామె ముఖముమీద తన మెత్తనిపాదముతో కొట్టుచు తొందరపెట్టసాగెను. పిల్లి యింటిలోనుండి వెలుపల కేగవలెనను ఉద్దేశముతో అట్లు చేయుచున్నదని తలచి యామె వెంటనేలేచి గుమ్మముదగ్గరకు వచ్చెను. కాని తలుపు తెరచియే యుండెను. వెన్నెల పూర్ణముగ కాయుచుండెను. ఆమె యప్పుడా పిల్లి యభిప్రాయమును గనుగొనలేక యింటి వెలుపల నలువైపుల జూడగా ఒక మనుష్య

డింటియెదుట చెట్లక్రింద దాగియుండెను. అంతనామె తలుపు తక్షణమేమూసి దీపములనన్నిటిని వెలిగించి పిల్లలను నిద్రలేపి తన భర్తవచ్చువరకు కడుజాగ్రతగా నుండెను. ఆ దినమున నాతెలివిగలపిల్లి సకాలమున తెలుపకపోయినచోనెట్టి దొంగతనము నెట్టి దౌర్జన్యము జరిగెడిదోకదాయని యామె పలుమారు పలుకుచుండెడిది.

197950.

PRINTED AT THE MADRAS DIOCESAN PRESS.— A. 18299.

21 FEB 1922

## MY CREED

By Frances Meier

I will help while I live all dumb creatures around me,
I will build wind-breaks and silos and stack my barns full,
I will bind up the wounds and protect them from pitfalls,
Just to help them to know they can have faith in mere man.

I will go out in the highways and build them retreats—
The lame, the blind and those wearied of storms,
I will bear winds and sleet, if the desire for bearing
Is sealed with the thanks in dumb animals' eyes.

I'll sink wells for the winter, which they are so badly in need,
I will offer my barns, and my hands and my feed—
To inspire my neighbours with friendlier feeling
Towards those, who for strength, we're dependent upon.

I will live so that when life's twilight comes near,
Bringing scenes of the past—be they pleasant or nay,
You will pause in your work and say ever so kindly
The dumb beasts will most miss that man passing away!

# Convictions for the year 1922

This return is published to inform the public of the nature and extent of acts of cruelty to animals discovered by the Society in the City of Madras.

The following **CONVICTIONS** for cruelty to animals were obtained in Madras during the whole year 1921 by the Society's Agents:—

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. | Working Horses in an unfit state | | | | ... | ... | 60 |
| 2. | Do. | Ponies | do. | | ... | ... | 418 |
| 3. | Do. | Bullocks | do. | | ... | ... | 1,758 |
| 4. | Do. | Buffaloes | do. | | ... | ... | 2 |
| 5. | Do. | Mules | do. | | ... | ... | ... |
| 6. | Cows ill-treated | | ... | ... | ... | ... | ... |
| 7. | Calves do. | | ... | ... | ... | ... | 29 |
| 8. | Fowls do. | | ... | ... | ... | ... | 3 |
| 9. | Donkeys do. | | ... | ... | ... | ... | ... |
| 10. | Goading Bulls | | ... | ... | ... | ... | ... |
| 11. | Overloading | | ... | ... | ... | ... | ... |
| 12. | Owners causing cruelty ... | | | ... | ... | ... | 56 |
| | | | | | | Total... | 2,326 |

1921-వ సంవత్సరములో జీవహింసకై చేయబడిన దండనల జాపితా:—

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | పాటుపడుటకు శక్తిలేకుండ బాధపడుచుండు గుఱ్ఱములను బాధించి పనులు చేయించుచుండినందులకై శిక్షింపబడిన నేరములు | | ... | ... | ... | 60 |
| 2. | ,, తట్టులను | ,, | ... | ... | ... | 418 |
| 3. | ఎద్దులను | ,, | ... | ... | ... | 1,758 |
| 4. | ,, పోతులను | ,, | ... | ... | ... | 2 |
| 5. | ,, కంచరగాడిదలను | ,, | ... | ... | ... | ... |
| 6. | గోవులను క్రూరముగా బాధించిన నేరములు ... | | ... | ... | ... | ... |
| 7. | దూడలను ,, | | ... | ... | ... | 29 |
| 8. | కోళ్లను ,, | | ... | ... | ... | 3 |
| 9. | గాడిదలను ,, | | ... | ... | ... | ... |
| 10. | ఎడ్లను మునికోలతో పొడిచినది | | ... | ... | ... | ... |
| 11. | ఎక్కువ బరువును మోపినది | | ... | ... | ... | ... |
| 12. | సొంతగాండ్రు చేసిన పైనుదహరింపబడిన నేరములు | | ... | ... | ... | 56 |
| | | | | | వెరసి... | 2,326 |

ఈ సంఘమునకు సంబంధించిన కార్యములు, వారువారు ఇష్టపడి యుపకారముగా ఇచ్చు ధనమువలననే జరు[illegible]ు.

The Society is supp[illegible] Contributions.